ఈనెల 10 నుండి విజయరామరాజుపేటలో రీసర్వే

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండలంలోని విజయరామరాజుపేటలో ఈ నెల 10తేదీ నుండి రిసర్వే నిర్వహించబడుతుందని ఎమ్మార్వో లక్ష్మి తెలిపారు ఈ సందర్భంగా శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు ఈ సభలో రైతులతో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రైతులందరూ భూమిని రీ సర్వే చేయించుకోవాలని తెలిపారు భూమి మార్పులు చేర్పులు మరణాలు ఉన్న సరి చేయించుకోవాలని తెలిపారు ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లపు విజయ్ కుమార్ ఎంపీటీసీ బాలకృష్ణ వైస్ ఎంపీపీ దొండా నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

5న బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 5వ తేదీ శనివారం డా: బాబు జగ్జీవన్రామ్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక గుండాల జంక్షన్ వద్ద ఉన్న ఎస్.ఆర్. శంకరన్ మీటింగు కాంప్లెక్స్ నందు సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో డా: బాబు జగ్జీవన్రామ్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్ సి నాయకులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వైసీపీ మండల పార్టీ అధ్యక్షునిగా ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు

విశాలాంధ్ర - మునగపాక : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మునగపాక మండల పార్టీ అధ్యక్షుడిగా ఆడారి గణపతి అచ్చియ్యనాయుడును మూడవసారి పార్టీ అధిష్టానం నియమించింది. అచ్చియ్యనాయుడు నియామకం పట్ల పార్టీ నాయకులు పలువురు అభినందనలు తెలిపారు. తనను మండల పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి,జిల్లా అధ్యక్షులు బూడి ముత్యాలనాయుడు, అనకాపల్లి పార్లమెంటరీ ఇంచార్జ్ కరణం ధర్మశ్రీకి, యలమంచిలి మాజీ ఎమ్మెల్యే కనబాబురాజుకు గణపతి అచ్చియ్యనాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

పశువుల నీటి తొట్టి నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని తిమ్మాపురం గ్రామంలో పశువులు ఎక్కువగా సంచరించే స్థలంలోని నీరు ఉంచేందుకు తొట్టి నిర్మాణం పనులను సర్పంచ్ కర్రీ సత్యనారాయణ శంకుస్థాపన చేశారు .వేసవికాలం కావడంతో పశువులకు సకాలంలో నీరు అందించడం వల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదని అది దృష్టిలో ఉంచుకొని స్మశాన వాటిక సమీపంలో ఈ తొట్టి నిర్మిస్తున్నామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ సంధ్యారాణి, వీఆర్పీ లోవతల్లి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు బోల్తా... ఏడుగురికి గాయాలు

విశాలాంధ్ర-యలమంచిలి : యలమంచిలి వద్ద ఆర్టీసీ బస్సు బోల్తా ఏడుగురికి గాయాలు మరి కొంతమందికి స్వల్ప గాయాలు ఆస్పత్రికి తరలించారు. పోలీసులు అందించిన వివరాలు శుక్రవారం సాయంత్రం యలమంచిలి మండలం పురుషోత్తపురం జంక్షన్ సమీపంలోని జాతీయ రహదారిపై నుంచి వంటపొలాలలోకి ఆర్టీసీ బస్సు బోల్తా పడిన ప్రమాదంలో ఏడుగురికి తీవ్రగాయాలు కాగా మరి కొంతమందికి స్వల్ప గాయాలైనాయి. క్షతగాత్రులు అందరినీ అంబులెన్స్ లో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. టెక్కలి నుంచి రాజమండ్రి కి ప్రయాణిస్తున్న ఈ బస్సులో 22 మంది ప్రయాణికులు ప్రయాణిస్తుండగా పురుషోత్తపురం జంక్షన్ వద్దకు వచ్చేసరికి ద్విచక్ర వాహనాన్ని తప్పించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది. బస్సు బోల్తా పడిన సమయంలో ప్రయాణికులు కేకలు వేయడంతో స్థానికులు బస్సులోని క్షతగాత్రులను రక్షించి పోలీసులకు సమాచారం అందించారు గాయాలైన క్షతగాత్రులను అనకాపల్లి ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉప్పరాపల్లిలో చలివేంద్రం ప్రారంభం



విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో ఉప్పరాపల్లి గ్రామంలోని చలివేంద్రం ఏర్పాటు చేశారు. స్థానిక పంచాయతీ ఆధ్వర్యంలో పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ఈ చలివేంద్రాన్ని సర్పంచ్ సేనాపతి శ్రీరాములు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కర్రీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా సీతారాముల పెళ్ళి రాట

విశాలాంధ్ర-చోడవరం : ఏప్రిల్ 04, ఈ నెల 6న శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకుని, సప్తమి శుక్రవారం మైచర్లపాలెం, దామునాపల్లి తదితర గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో వేడుకగా పెళ్లిరాట వేశారు. సాక్షాత్ శ్రీ మహావిష్ణు స్వరూపమైన శ్రీరామచంద్రుని, సీత మహాతల్లిని ముత్తయిదువలు పెండ్లికి సిద్ధం చేసి, వేకువజాము నుండి వేదమంత్రాలు నడుమ మంగళ స్నానాలు చేయించారు. జగద్రక్షకుడుగా మూర్తిభవించిన తేజో రూపంతో శ్రీరామచంద్రుని పెండ్లి కుమారుడు గా, మహాలక్ష్మి అంశ సీతమహాతల్లిని పెండ్లి కుమార్తెగా సిద్ధం చేశారు. గతేడాది పునర్నిర్మి0చుకున్న శ్రీ సీతా రామాలయంలో తొలి ఏడాది కల్యాణం జరుపు కుంటున్నట్లు మైచర్లపాలెం గ్రామ పెద్దలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు బూరె మణిక్యం, బలిరెడ్డి నాగేశ్వరరావు, బలిరెడ్డి సత్యారావు, ఆశం శ్రీనువాస రావు, పాతాళం వెంకట రమణ (కాసుబాబు), పాతాళం కామరాజు, కె. శ్రీను, నానుబిల్లి అర్జున నరసింగరావు (చిన్నాయుడు), మైచర్ల శంకర్, కోన కనకారావు, వేపాడ అచ్చి0నాయుడు, ధర్మిశెట్టి కనకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మునగపాక: మండలంలో మూలపేట గ్రామంలో శుక్రవారం శ్రీ సీతరాముల పెళ్లిరాట మహోత్సవం ఘనంగా జరిగింది. మొల్లేటి నూకరాజు-సుబ్బలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 6న జరగనున్న శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా సీతారాముల కల్యాణ రాట వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీశెట్టి గంగ అప్పలనాయుడు,రామాలయ కమిటీ చైర్మన్ ఆడారి కాశీరావు,ఆవకాలవ చైర్మన్ ఆడారి సన్యాసినాయుడు,గ్రామ పెద్దలు కాండ్రేగుల ఈశ్వరరావు,భీశెట్టి పైడికొండ,కాండ్రేగుల నాగేశ్వరరావు, కాండ్రేగుల రాము,ఆడారి సన్యాసినాయుడు పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల బకాయిలు విడుదల చేయాలి

విశాలాంధ్ర-కే.కోటపాడు : ఉపాధి కూలీల బకాయిలు వెంటనే విడుదల చేయాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గండి నాయన బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కారం కొరకు ఈ మండలం సూరెడ్డిపాలెం గ్రామంలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా గండి నాయన బాబు మాట్లాడుతూ ఉపాధి కార్మికులు బకాయిలు తొమ్మిది వారాలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని, కేంద్ర బడ్జెట్లో జాతీయ ఉపాధి పథకం 2014 నుండి 2024 వరకు లక్ష 25 వేల కోట్ల నుండి ఇప్పుడు 65,000 కోట్లకు కేంద్ర బిజెపి ప్రభుత్వం తగ్గించిందని అన్నారు, అందులో మెటీరియల్ కాస్ట్ 60%, కార్మికులు 40% కుదించారని, అందువలన గ్రామాల్లో సిసి రోడ్ నిర్మాణం, అంగన్వాడి బిల్డింగులు, సచివాలయ బిల్డింగులు, వేయటం జరుగుతుందనిఅన్నారు. కూలీలు పనిచేసిన 15 రోజులులోగా పేమెంట్లు చేయాలని చట్టంలో ఉందని, మంచినీళ్ల కు, తట్టా, గుణపం, గడ్డపార, అదనంగా డబ్బులు ఇవ్వాలని, సమ్మర్ అలివెన్స్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కార్మికులు సూరెడ్డి నారాయణమూర్తి , బొడ్డు తాత నాయుడు, కర్రి చంద్రుడు, సూరెడ్డి చంద్ర దేవుడు, వట్నాన ఈశ్వరరావు మనము పైడిమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మానవ సహాయం, విపత్తు ఉపశమనం హార్డ్ శిక్షణా కేంద్రానికి ఎన్.సి.సి విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 3వ సంవత్సరం చదువుతున్న పందూరి స్నేహలత అనే ఎన్.సి.సి నేవల్ విభాగానికి చెందిన క్యాడేట్‌కి ఆంధ్ర యూనివర్సిటీలో గల అమెరికన్ సెంటర్ అమెరికా ఇండియా మానవ సహాయ మరియు విపత్తులు ఉపశమనం హార్డ్ శిక్షణ కేంద్రంనకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి సీతాలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణ అమెరికన్ సేవాదళం మరియు భారతీయ సేవాదళం వారి సంరక్షణలో, ఎన్సిసి క్యాడేట్స్ కి మానవ సహాయం మరియు విపత్తుల ఉపశమనం కొరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. సబ్బవరం డిగ్రీ కళాశాల నుండి ఎంపిక కాబడిన పందురి స్నేహలతకు ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మరియు ఏఎన్ఓ డాక్టర్ బి లక్ష్మి అభినందనలు తెలియజేశారు.

పాఠశాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

సర్పంచ్ గెడ్డం ఆదిలక్ష్మి ఆనంద్

విశాలాంధ్ర-గొలుగొండ : రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవతో మంజూరు చేసిన నిధులతో ఎన్ గదబ పాలెం ఎంపీపీ పాఠశాలలో సీసీ రోడ్డు నిర్మాణపు పనులను ప్రారంభించడం జరిగిందని సర్పంచ్ గెడ్డం ఆదిలక్ష్మి ఆనంద్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మండలంలో పాత మల్లంపేట పంచాయతీ పరిధిలో ఉన్న ఎన్ గదబ పాలెం ఎంపీపీ పాఠశాలలో సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ ఆదిలక్ష్మి ఆనందం శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో వివిధ అభివృద్ధి పనులకు స్పీకర్ అయ్యన్న ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయడంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు గెడ్డం నానాజీ, నీలపు చంద్రరావు, చీమల రాము, గౌర దేముడు, వార్డు మెంబర్ చీమల భవాని ఉపాధ్యాయులు పి ఈశ్వరరావు రుత్తల గంగరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భగీరథ జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించండి

- రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు నూకరాజు
- రాష్ట్ర బీసీ శాఖ మంత్రి సవితమ్మకు వినతి

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : రాష్ట్రవ్యాప్తంగా మే 4వ తేదీన వైశాఖ శుద్ధ సప్తమి ఆదివారం భగీరథ జయంతిని రాష్ట్ర పండుగగా జరిపించాలని రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ వీరవంక గురుమూర్తి,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఉత్తరాంధ్ర జోన్1 కోఆర్డినేటర్ పూతి కోటేశ్వరరావు,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు అనకాపల్లి పార్లమెంటరీ బీసీ విభాగం కోఆర్డినేటర్ గుర్రం నూకరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎంబీసీ సంచార జాతుల రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర బీసీ శాఖ మంత్రి శ్రీమతి ఎస్. సవితమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భగీరథ జయంతి మహోత్సవాలపై జీవో తయారు చేయాలని సంబంధిత అధికారులకు ఓ ఎస్ డి కి వినతిపత్రం అందజేశారు అదేవిధంగా రాష్ట్రస్థాయిలో రాష్ట్ర సాగర సాధికారిక కన్వీనర్ తో పాటు పదిమంది రాష్ట్ర సగర సంగం నాయకులకు ఆహ్వానాలు పంపించమని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయమని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రాష్ట్ర మంత్రి సవితమ్మకు సగరల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

టిడిఆర్ బాండ్లు వద్దు... నగదు ఇవ్వాలి

విశాలాంధ్ర-అచ్యుతాపురం : టిడిఆర్ బాండ్లు వద్దు, నష్టపరిహారం ఇచ్చి పునరావసం కల్పించాలని అచ్యుతాపురం నుండి అనకాపల్లి రోడ్డు నిర్వాసితులు నిరసన తెలిపారు. శుక్రవారం చోడపల్లి సచివాలయంలో టిడిఆర్ బాండ్లపై అవాహన కల్పించడానికి వచ్చిన ఆర్డీవోకి టిడిఆర్ బాండ్లు వద్దు, నగదు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాసితుల సంఘం కన్వీనర్ ఆర్. రాము, ఎస్ బ్రహ్మాజీ మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం, పునరావసం కల్పించేలాగా న్యాయం చేయాలన్నారు. టిడిఆర్ బాండ్ల ప్రతిపాదనలను విరమించుకోవాలన్నారు. రోడ్డు నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేసే విధంగా బాండ్ల పేరుతో మోసం చేస్తున్నారని ఆరోపించారు. బాండ్లు వద్దు, నగదు ఇవ్వాలని సమావేశం నుండి నిర్వాసితులు వచ్చేసారన్నారు.

మైచర్లపాలెంలో చలివేంద్రం

విశాలాంధ్ర-చోడవరం : మండలం లోని మైచర్లపాలెం గ్రామంలో సర్పంచ్ బూరే మాణిక్యం ఆద్వర్యంలో శుక్రవారం చలివేంద్రం ప్రారంబించారు. బాటసారులు, పాద చారులు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఎంత గానో దోహద పడుతుందని సర్పంచ్ అన్నారు. గ్రామాల్లో వేసవి లో చలివేంద్రం ప్రజలకు ఊపిరి పోసినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాలు కాపాడండి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు

విశాలాంధ్ర-అనకాపల్లి : అనకాపల్లి -చోడవరం రోడ్డు మరమ్మతులు చేసి ప్రజలు ప్రాణాలు కాపాడాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు డిమాండ్ చేశారు. మండలంలోని బలువాడ పంచాయతీ దర్జీ నగర్ ప్రధాన రహదారి వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ పూర్తిగా గోతులమయం అయిపోయి నిరంతరం ప్రమాదాలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని దొరబాబు ఆవేదన వ్యక్తం చేసారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేసారు. మేము అధికారంలోకి రాగానే రోడ్లు మరమ్మతులు చేస్తామని చెప్పి సుమారుగా పది నెలల కాలం అవుతున్న నేటి కూడా రోడ్లు మరమ్మత్తు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. గోతులు పడిపోయిన రోడ్లు వెంటనే మరమ్మతులు చేయాలని లేని పక్షంలో కుటమి నాయకులు ఇంటి వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు, గొర్లె దేముడు బాబు. కుండూరి వీరచారి, కె.బుజ్జి, జె.మహేష్, నాగరాజు,నరాల శెట్టి సత్యనారాయణ . విత్తనాలు పోతురాజు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

విధుల్లో సమగ్రత, సమర్థత పెంపొందించుకోవాలి

విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: పోలీసులు విధులలో సమగ్రత, సమర్థత పెంపొదించుకోవాలని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం పరిశీలించారు.ఈ తనిఖీల్లో జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో, (డీసీఆర్బి)స్పెషల్ బ్రాంచ్ (ఎస్ బి), పోలీస్ కంట్రోల్ రూమ్ (పి సి ఆర్), జిల్లా పోలీస్ కార్యాలయం (డిపిఓ) విభాగాల్లోని రికార్డులను సమీక్షించారు. పోలీస్ శాఖ నిర్వహిస్తున్న విధులను సమగ్రంగా పరిశీలించి, పనితీరును మెరుగుపరిచేందుకు అవసరమైన మార్గదర్శకాలు, సూచనలు అందించారు.డీఐజీ పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన క్రమశిక్షణ, నూతన విధానాల అమలు వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. జిల్లా పోలీస్ విభాగాలు తమ విధుల్లో మరింత సమర్థత, సమగ్రత పెంపొందించు కునేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్శనలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్, అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, కార్యనిర్వాహక అధికారి ఏ.రామ్ కుమార్, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మీ, గఫూర్, రమేష్, రామకృష్ణారావు ఇతర పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.25 లక్షలు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి : నిర్వాసితులు డిమాండ్

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో అమలాపురం పంచాయతీ, మూలపర్రలో శుక్రవారం వైజాగ్-చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీపై తుఫాన్ భవనంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ మాట్లాడుతూ నిర్వాసితులు సమస్యలు త్వరితగతిన పూర్తి చేసి ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని, అందువల్ల నిర్వాసితులకు 2013 భూ సేకరణ ప్రకారం 2024 డిసెంబర్ 31 నాటికి పద్దెనిమిది సంవత్సరాలు నిండి ప్యాకేజీ కి అర్హులుగా మూలపర్ర గ్రామంలో 198 లబ్ధి దారులు వచ్చారని వీరికి ఒక్కొక్కరికి ఎనిమిది లక్షల ముప్పై ఆరు వేల రూపాయలు ప్యాకేజీ, పెదబోదుగల్లం రెవెన్యూలో 5 సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు. ఇతర భూమి సమస్యలు పరిష్కారం చేస్తామని,మూలపర్ర గ్రామంలో గ్రామ కంతం, రాస్తాలో ఉన్న ఇల్లు కు త్వరలో నే నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు,ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, గ్రామ ఉప సర్పంచ్ గంటా నర్సింగరావు, వైయస్సార్ సిపి నాయకులు సూరకాసుల గోవిందరావు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి నిర్మాణ ఖర్చులు పరిగణనలోకి తీసుకుని పద్దెనిమిది సంవత్సరాలు నిండిన అర్హత ఉన్నవారుకి అవార్డు ప్రకటించిన తేదీ నాటికి పద్దెనిమిది సంవత్సరాలు నిండి వివాహం అయిన మహిళలకు కూడా ప్యాకేజీ 25 లక్షలు రూపాయలు చెల్లించాలని అలా అయితే మరలా పునరావాసం కల్పించే ప్రాంతంలో ఇల్లు నిర్మించుకోగలమని లేకపోతే ఇల్లు నిర్మించు కోలేక ఇక్కడ నివాసాలు కోల్పోయి తీవ్రంగా నష్టపోతామని ఆవేదన చెందారు, పరిశ్రమలు అభివృద్ధి కోసం భూములు, జీవితాలు త్యాగం చేస్తున్న మాసమస్యలు పరిష్కారం చూపకుండా నిర్మాణాలు ప్రారంభించారని, పరిశ్రమలకు భూములు కేటాయించారని ఇది ఎంతవరకు సమంజసమని నిర్వాసితులు అందరూ మమ్మల్ని ఆదుకోవాలని ముక్తకంఠంతో ఆర్డీవోను కోరారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మాట్లాడుతూ ప్యాకేజీ విషయం వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరసింహా మూర్తి, గ్రామ సర్పంచ్ శంకర్రావు, సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, ఎస్.గోవిందరావు, వై.అప్పలరాజు, ఆర్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రిషిలో ఘనంగా ఫేయిర్ వెల్ డే

విశాలాంధ్ర-నర్సీపట్నం : స్థానిక రిషి డిగ్రీ కాలేజీలో ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిషి విద్యాసంస్థల కరస్పాండెంట్ కోన సతీష్ హాజరై తమ కళాశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని, అలాగే ఇటీవల నిర్వహించినటువంటి ఎస్బై రిక్రూమెంట్ లో తమ కళాశాల విద్యార్థులు ముగ్గురు ఎంపిక అయ్యారని, ఈ సందర్భంగా విద్యార్థులకు, తెలియజేసారు. అలాగే ముఖ్యఅతిథిగా హాజరైన అనకాపల్లి జిల్లా ఏపీ సీపీ ఎస్ అధ్యక్షులు గాడి సూర్యప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. చదువుతో సహా ముఖబుద్ధి సాధ్యపడుతుందని చదివి ఉంటే ఎక్కడైనా ఏదైనా చేయొచ్చు అన్నారు. బాగా చదువు మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్ ఆర్వై నాయుడు, రిషి డిగ్రీ కాలేజ్ ఇన్చార్జ్ శ్రీనివాసరావు, అధ్యాపక బృందం పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా కట్టుకున్నాయి. అనంతరం అధ్యాపకుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

కనీస సదుపాయాల లేమిలో ఉపాధి హామీ పనులు

నీరు, నీడ లేక మండే ఎండల్లోనే పనులు... - లబోదిబోమంటున్న ఉపాధి కార్మికులు

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం మండలంలో శుక్రవారం నుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు ప్రారంభించినట్లు ఏ.పి.ఓ. దేవి, ఈ.సి. రామునాయుడు తెలియజేశారు. పని ప్రదేశంలో కనీస సదుపాయాలు కరువయ్యాయని ఉపాధి కార్మికులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వంలో పార, గునపం, నీడకు టెంట్, తాగడానికి మంచి నీళ్లు, ఇతర సదుపాయాలు కల్పించేవారు. మండలంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద 2025-26 ఆర్థిక సంవత్సరం గాను లేబర్ బడ్జెట్ లో కేటాయించిన 3,72,979 పని దినములతో రూ. 18 కోట్ల 65 లక్షల తో వివిధ పనులు చేపట్టనున్నారు. వీరిలో మొత్తం జాబ్ జార్డులు సంఖ్య -8,419, వేతనదారుల సంఖ్య -12,665 వున్నట్లు తెలిపారు. మండలంలోని 28 గ్రామ పంచాయితీలలో ఉపాధి పనులు ప్రారంభించామన్నారు. 2798 మంది వేతనదారులు పనికి హాజరు అయ్యారని తెలిపారు. నర్సయ్యపేట పాషా బంధ చెరువులో చేపట్టిన ఉపాధి హామీ పనుల్లో కనీస సదుపాయములు లేవని ఉపాధి కూలీలు అరోపిస్తున్నారు. పని ప్రదే శంలో కనీస సదుపాయాలు కల్పించవలసిందిగా ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నారు.

సీతారామస్వామి ఆలయానికి సీసీ రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-వి.మాడుగుల : మాడుగుల కొబ్బరితోటవీధిలో గల శ్రీసీతారామస్వామి ఆలయ ఉత్తర ద్వారానికి వెళ్లే మార్గంలో శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ యడ్ల కళావతి, ఉప సర్పంచ్ జవ్వాది వరహాల ప్రారంభించారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడంపై ఆలయ నిర్వాహకులు వీరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆర్య వైశ్య సంఘ ఉపాధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు, పంచాయతీ వార్డు మెంబర్లు కనకదుర్గ, భూసాల అప్పలరాజు, మండల సతీష్ తదితరులు పాల్గన్నారు.

ఉపాధి మేట్లను తొలగించడం తగదు

విశాలాంధ్ర-చీడికాడ : మండలంలోని మంచాల గ్రామలో ఉపాధి మేట్లును తొలగించడం తగదని వైసిపి మండల కన్వీనర్ గొల్లవిల్లి రాజుబాబు అన్నారు. గ్రామంలోని పద్దింటి సూర్యకళ బోణి ఈశ్వరి మెట్లుగా రెండు గ్రూపులలో పనిచేస్తున్నారని వారిని తొలగిస్తున్నారని ప్రచారం జరుగుతుందని వారినే మెట్లుగా కొనసాగించాలని కోరుతూ యంపిడిఓ హేమసుందరరావు కు ఉపాధికూలీలు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా రాజుబాబు మాట్లాడుతూ మండలంలో కొంతమందిని రాజకీయంగా మేట్లను తొలగిస్తున్నారు మేట్లును తొలగించడం ఆపాలని ఆయన అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మ వైసిపి నాయకులు కసిరెడ్డి రామకృష్ణ సర్పంచులు శరగడం సన్యాసి నాయుడు కసిరెడ్డి సూర్యనారాయణ వంటాకు నరసింహమూర్తి ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

రోలుగుంటలో లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-రోలుగుంట : బీసీ, ఓసీ, ఈబీసీ కార్పొరేషన్ రుణాల కోసం లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పాల్గొన్నారు. ఎంపీడీవో ఎస్.నాగేశ్వరరావు పర్యవేక్షణలో బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. రోలుగుంట ఏపీజీవీబీ, నర్సీపట్నం ఎస్బిఐ ఏడీబీ, ఏపీజీవీబీ, డీసీసీబీ, కొత్తకోట ఏపీజీవీబీ, అధికారులు ధ్రువపత్రాలు పరిశీలించారు. 520 మంది దరఖాస్తులు చేసుకోగా, ఇంటర్వ్యూలకు మాత్రం 220 మంది హాజరైనట్టు ఎంపీడీవో తెలిపారు. ఎంపికైన వారికి దశల వారీగా సబ్సిడీ రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలిలో శుక్రవారం ఉదయం పరవాడలో ఉన్న ఎస్వీఆర్ డ్రగ్స్ పరిశ్రమకు ఏ షిఫ్ట్ కు విధులకు వెళుతున్న బగాది రమణారావును లారీ ఢీకొట్టడంతో దుర్మరణం చెందారు . మృతునికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారని , నష్టపరిహారం ఇచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము డిమాండ్ చేశారు . ఇటువంటి ప్రమాదాలు నిరంతరం తరచూ జరుగుతున్నాయని , ప్రమాదాల అరికట్టేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు . భారీ వాహనాలుపై నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు.

ఘనంగా శ్రీరామనవమి రాట మహోత్సవం

విశాలాంధ్ర-వి.మాడుగుల : మాడుగుల గవరవీధిలో గల శ్రీవైభోగ శ్రీసీతారామస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా శ్రీరామ కళ్యాణం నిమిత్తం వేదపండితుల ముహూర్తం ప్రకారం రాట మహోత్సవాన్ని నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు స్వామివారికి కళ్యాణం జరిపిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

బీసీ సమరభేరిని విజయవంతం చేయాలి : సూదికొండ మాణిక్యాలరావు

విశాలాంధ్ర - అనకాపల్లి : బీసీ కులాల రాజకీయ సామాజిక అభివృద్ధి కోసం బీసీ కుల గణన జరిగి తీరాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రములో అన్ని జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము లు ముందు జరిగేనిరసన కార్యక్రమము ను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ సూదికొండ మాణిక్యాలరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక కొడుగంటి గోవిందరావు భవనం నందు నందు బిసి సమరభేరి గోడపత్రికలను బిసి సంఘాల నేతలతో కలసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాణిక్యాలరావు మాట్లాడుతూ. బి సి వర్గాల ప్రజల రాజకీయ సామాజిక ఆర్థిక అభివృద్ధి సాధన కోసం బిసి కుల జన గణన జరిపి తీరాలని డిమాండ్ చేశారు. బీసీ సమరభేరి గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతముల అభివృద్ధి సాధన సమితి కన్వీనర్ కోన లక్ష్మణ్ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బొట్టా చిన్నియాదవ్ బిసి సంఘం జిల్లా నాయకులు వాయిబోయిన శేఖర్ ప్రజా సంఘాల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు బొడ్డేడ అప్పారావు బిసి సంఘం కో కన్వీనర్ బొబ్బిలి గోవింద గౌడ శెట్టి బలిజ సంఘం నేత విత్తనాల పోతురాజు, ప్రజా సంఘాల నేతలు మత్తుర్తి సూరిబాబు, సూదికొండ బాలరాజు, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాములవారి పెళ్లి రాట

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని శ్రీరామ నవమి మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పలు గ్రామాలలో రామాలయాల వద్ద ఉత్స కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో రాములవారి పెండ్లిరాట మహోత్సవాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం తొలుత పందిరి రాటకు పసుపు రాసి, కుంకుమ బొట్లు పెట్టి, పూలతో అలంకరించి, పూజలు చేశారు.వేశారు.అనంతరం వేద మంత్రోచ్చారణ నడుమ రాట వేశారు.సబ్బవరం రామాలయం వద్ద శుక్రవారం గ్రామ సర్పంచి దెడ్డం ప్రసాదరావు, రామాలయం కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో పండితులు పందిరి రాట వేశారు.రావులమ్మపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి అధ్వర్యంలో రాములవారి పెండ్లి రాట వేశారు . బంగారమ్మపాలెం లో గ్రామ సర్పంచ్ దాడి లావణ్య కన్నో నాయుడు ఆధ్వర్యంలో పెండ్లిరాట వేసారు. ఈనెల 6వ తేదీ స్వామి వారి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సబ్బవరపు ముత్యాలనాయుడు, సబ్బవరపు దేముడుబాబు, దేంగేటి ప్రకాష్, దెంగేటి నాని, బర్ల రమణ ,కోరాడ శ్రీనివాసరావు, నాని ,బేతన శ్రీనివాసరావు ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి మండల యువజన విభాగం అధ్యక్షులుగా బాధపు హరికృష్ణ

అనకాపల్లి పట్టణ మహిళ విభాగం అధ్యక్షురాలుగా దొడ్డి రామలక్ష్మి

విశాలాంధ్ర- అనకాపల్లి: అనకాపల్లి నియోజకవర్గానికి సంబంధించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులను మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అనకాపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులుగా సుందరయ్య పేట గ్రామానికి చెందిన బాధపు హరికృష్ణను నియమించారు. అలాగే పట్టణ యువజన విభాగం అధ్యక్షులుగా వేగి త్రినాథ్, కసింకోట మండల యువజన విభాగం అధ్యక్షులుగా నీటి పల్లి దివాకర్ ను నియమించారు. అనకాపల్లి పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలిగా దొడ్డి రామలక్ష్మిని మండల మహిళా అధ్యక్షురాలుగా కొణతాల పద్మకుమారి, కసింకోట మండల మహిళా అధ్యక్షురాలిగా నూకరత్నం లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా పార్టీ అధ్యక్షులు తెలిపారు. ఇదిలా ఉండగా మండల యువజన విభాగం అధ్యక్షులుగా నియమించబడ్డా బాధపు హరికృష్ణ మాట్లాడుతూ. తనకిచ్చిన బాధ్యతను పూర్తిస్థాయిలో పార్టీ బలోపేతానికి కేటాయించి కృషి చేస్తానని తెలిపారు.

ఏఎంసీ చైర్మన్ నియామకంపై పున:పరిశీలించండి: టిడిపి కార్యకర్తలు

విశాలాంధ్ర-రాజాం : రాజాం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి (జనసేన) పార్టీకి కూటమి ప్రభుత్వం కేటాయించడం పై రాజాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కార్యలయం వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. వంగా వెంకట్రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాజాం ప్రాంత నాయకులు, కార్యకర్తలు ఎన్నో దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ జెండాలు మోస్తూ ఎన్నో ఆటుపోట్ల ఎదుర్కొంటూ, కష్టనష్టాల్లో, రాత్రి పగలు అనే తేడా తెలుగుదేశం పార్టీ కొరకు శ్రమించిన కార్యకర్తలకు అన్యాయం జరిగిందని, పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పార్టీ అధినాయకులు పునరాలోచించాలని, పార్టీ కొరకు కష్టపడిన తెలుగుదేశం నాయకులను గుర్తించి వారికి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారులూ... స్పందించండి

- రక్షణ గోడలకు తెలుపు సున్నం వేసి సి.పి.ఎం వినూత్న నిరసన

విశాలాంధ్ర-చోడవరం : ప్రభుత్వ అధికారులూ స్పందించండి అంటూ సి.పి.ఎం. నేతలు శుక్రవారం రక్షణ గోడలకు సున్నం వేసి, వినూత్నంగా నిరశన తెలియజేశారు. చోడవరం-అనకాపల్లి రోడ్డులో గూనూరు వారి కళ్ళల మదుం దగ్గర ఉన్న కల్వర్ట్‌కు రక్షణ గోడ లేక అనేక ప్రమాదాలకు నిలయంగా మారింది. కనీసం హెచ్చరిక బోర్డులను సైతం పెట్టక , ఒక వైపు పూర్తిగా రక్షణ గోడలేక, ఒకవైపు ఉన్న రక్షణ చిన్నపాటి గోడ కనిపించక పోవడంతో తరచూ పలు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సీ.పీ.ఎం. నాయకులు వి.శ్రీనివాసరావు, నాగిరెడ్డి సత్యనారాయణ తదితరులు రక్షణ గోడలకు తెల్ల సున్నం వేసి, వినూత్నంగా నిరసన తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఇటీవల ఇదే రోడ్డులో వెంకన్నపాలెం వద్ద రక్షణ గోడ లేని కల్వర్టు వద్ద ప్రమాదం జరిగి కాలువలో బైకర్లు పడి, ఒక చిన్నారి మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయిన ట్లు తెలిపారు. రోజూ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయిని, వెంకన్నపాలెం గోవింద్ మాస్టరు నాలుగు ఏళ్లుగా హెచ్చరిక బోర్డులు పెట్టి, తన బాధ్యతను సేవా భావంతో నిర్విహిస్తున్నారని తెలియజేశారు. చిన్న పని కూడా చేయలేని స్థితిలో ప్రభుత్వం, అధికార్లు ఉండడం అన్యాయం అని సీ.పీ.ఎం నాయకులు అన్నారు. సంక్రాంతి కి శిథిలమైన రోడ్లన్నీ బాగుచేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం, చోడవరంలో రోడ్లు, కల్వర్టులు ఎంత అద్వాన్నంగా వున్నను పట్టించుకునే పరిస్తితి లేకుండా పోయిందన్నారు. కల్వర్టులవద్ద గోడలు లేకపోయినా, కనీసం హెచ్చరిక బోర్డులు కూడా పెట్టకుండా అత్యంత నిర్లక్యంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించాలని లేనట్లయితే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-రాంబిల్లి : మండలం మూలజంప గ్రామంలో ఏ విధంగా ప్రకృతి వ్యవసాయం చేయాలి అనే విషయంపై శుక్రవారం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిణి విజేత మండల వ్యవసాయ అధికారిణి సుమంతల అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఆవు పేడ,ఆవు మూత్రం ద్వారా లభించే పోషక విలువలు ద్రవజీవామృతం ఏవిధంగా తయారు చేసుకోవాలో తెలియ జేశారు. ఇలా తయారుచేసుకొని వాడడం వల్ల భూమిలో సారం బాగా పెరిగి మంచి పంట దిగుబడి రావడానికి అవకాశం ఉంటుందని, అదేవిధంగా రైతులందరు తొలకరికి ముందు 30 రకాల విత్తనాలు కలిపి ఉన్న 12 కేజీల కిట్ వేయాలన్నారు.రసాయనాలతో పండించే ఆహారం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని, దిగుబడి కొంత తగ్గిన నాణ్యమైన ఉత్పత్తులు వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ విఎఎ సరోజినీ, శ్రీను, వ్యవసాయ విభాగ బృంద సభ్యులు, పంచాయితీ సెక్రటరీ దొరబాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, సర్పంచ్ వేగి అచ్చుయ్యనాయుడు, ఎంపీటీసీ అల్లవరపు నాగేశ్వరరావు, అందుకూరి ప్రసాద్ ములజంప గ్రామ రైతులు పాల్గొన్నారు.

రాములోరి కళ్యాణానికి శ్రీకారం

సందడిగా పందిరి రాటలు
గ్రామాల్లో ముమ్మర ఏర్పాట్లు

విశాలాంధ్ర-కొత్తవలస : శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని రాములోరి కళ్యాణ వేడుకలకు కొత్తవలస మండలంలోని పలుగ్రామాల్లో భక్తులు శుక్రవారం శ్రీకారం చుట్టారు. సీతారాముల కళ్యాణ వేడుకల్లో భాగంగా కొత్తవలస, కుమ్మరిబంజరు, మంగళపాలెం, నిమ్మలపాలెం, రామలింగాపురం, సీతంపేట, తుమ్మికపల్లి తదితర గ్రామాల్లో చిన్నా.. పెద్దలంతా కలిసి శాస్త్రోక్తంగా వేదంపండితులచే పందిరి రాటలువేసి సందడి ప్రారంభించారు. అలాగే శ్రీరామనవమి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు గాను గ్రామాల్లో పెద్దఎత్తున ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

ఘనంగా సామాలమ్మ తీర్థ మహోత్సవం

ఉత్సాహంగా సాగిన ఎడ్ల పరుగు ప్రదర్శన

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని బానాది పంచాయతీ శివారు మైచర్ల సింగవరం గ్రామంలో గల శ్రీ సామాలమ్మ తీర్థ మహోత్సవం గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం నుండి 6గంటల నుండి శ్రీ సామలమ్మ అమ్మ వారికి భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు మొక్కలు చెల్లించుకున్నారు. అలాగే మధ్యాహ్న 12గంటల నుండి ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.మధ్యాహ్నం 4గంటల నుండి ఏర్పాటుచేసిన ఎడ్ల పరుగు ప్రదర్శన ఉత్సాహంగా సాగింది. గెలుపొందిన ఎడ్ల యజమానులకు బహుమతులను ప్రధానం చేశారు.అలాగే 8గంటల నుండి ఏర్పాటు చేసిన డ్యాన్సు బేబీ డ్యాన్స్ కార్యక్రమం గ్రామస్తులు,యువత ఉత్సాహంగా చూసి తరించారు.ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వల్లంపూడి ఎస్సై బొడ్డు.దేవి పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

యువత కలిసిమెలిసి పనిచేయండి.. పార్టీని అభివృద్ధి చేయండి

జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాజేష్ వర్మ

విశాలాంధ్ర-గుర్ల : భారతీయ జనతా పార్టీ కోసం కార్యకర్తలతో కలిసిమెలిసి పనిచేయాలని జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాజేష్ వర్మ శుక్రవారం గుర్ల మండలంలో ఆనందపురం గ్రామం లో బీజేపీ అధ్యక్షుడు పోలిపల్లి కనకరాజు అధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నీ రకాల వైద్య పరీక్షలు ఈసీజీ, బీపీ, షుగర్, కంటి పరీక్షలు వైద్య నిపుణులు ప్రజలకి అవసరమైన వైద్య పరీక్షలు రోగులకుఉచిత మందులను అందజేసారు ఈవైద్య శిబిరంలో సుమారుగా 500 గ్రామస్థులు సేవలు ఉపయోగించుకున్నారు. వైద్య శిబిరం నిర్వాహకులు దాసరి ఈశ్వరావు, కనకరాజు,కొండపల్లి శ్రీనివాసరావు, ఆకుల మహేష్ మరియు వి.చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు.

రుణాల మంజూరు పేరుతో బీసీలతో ఆడుకుంటున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-అనకాపల్లి : రుణాల మంజూరు పేరుతో బీసీల మనోభావాలతో కూటమి ప్రభుత్వం ఆడుకుంటుందని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు జొన్నకోట చెన్న మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉండాలి జంక్షన్ వద్ద గల ఎస్. ఆర్ శంకరం భవనంలో జరుగుతున్న బీసీ కార్పొరేషన్ లోన్స్ మేళాలో బీసీలకు తీవ్ర అవమానం ఎదురైందన్నారు.బీసీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్ నిమిత్తం అనకాపల్లి టౌన్ నుండి 800 అప్లికేషన్ రాగా అందులో 150 మందికి మాత్రమే లోన్స్ ఇస్తామని చెప్పడం బీసీలను మనోభావాలతో ఆడుకున్నట్లేనని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా.. బీసీల ఆశల, మనోభావాలతో ఆడుకోవడం ప్రభుత్వానికి తగదు అని హితువు పలికారు. బీసీలను ఓటు బ్యాంకు గానే చూస్తున్న ప్రభుత్వానికి బీసీలు అందరూ ఐక్యమై తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఎన్నో ఆశలతో బీసీ లోన్స్ కోసం వచ్చిన బాధితులు అందరూ మౌనంగానే వెనక్కి వెళ్లిపోయారని ఒక్క అనకాపల్లి టౌన్ లోనే ఎనిమిది వందల మందికి 150 మంది లోన్ ఇస్తే అనకాపల్లి జిల్లాలో ఎంతమంది బీసీలకు అన్యాయం జరుగుతుందో అర్థం చేసుకోవచ్చన్నారు. బీసీల మనోభావాలటూ ఆడుకుంటున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ పాఠశాలలను ఎంఈఓ పి.బాల భాస్కరరావు పరిశీలన

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంపై సంతృప్తి వ్యక్తం

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని బొద్దాం,కొత్త బొద్దాం,పాటూరు గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి పి.బాల భాస్కరరావు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా పాఠశాలలలోని తరగతిగదులను, వంటగది, టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ సిస్టం,కిచెన్ గార్డెన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్ చదివించడం, రాయించడం వంటి చతుర్విధ ప్రక్రియలను చేయించారు. అలాగే టేబుల్స్ చదివించడం వర్క్ బుక్స్ మొదలైనవి పరిశీలించారు.అనంతరం పాటూరు ఎంపీపీ పాఠశాలలోని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి,విద్యార్థులతో సహా పంక్తి భోజనం చేసి వంటకాలను రుచిచూచి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-మునగపాక: మేజర్ పంచాయతీ మునగపాక గ్రామం నందు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవం ఈ నెల 14న బీచ్ బాయ్స్ ఆధ్వర్యంలో ఘనంగా జరపటానికి మునగపాక అంబేద్కర్ కాలనీ(ఎన్టీఆర్ కాలనీ)లో ఉన్న బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద మునగపాక గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగపు అవకాశం ద్వారా సర్పంచ్ గా ఎంపిక అయినందుకు ఎల్లవేళల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కి రుణపడి ఉన్నానని తెలియజేశారు. పిఎసిఎస్ మాజీ చైర్మన్ కోనపల్లి రామ్మోహన్ రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ దిశ నిర్దిష్ట చేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జరుపుకునే అవకాశం మనకు వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో దిమ్మల నూకరాజు, అంబేద్కరిజమే పునాది అసోసియేషన్ ఫౌండర్ రాజాన బుజ్జిబాబు, సి.హెచ్.మురళి, తెరపల్లి భాస్కరరావు, కొత్తపల్లి సుర అనిల్, మాటూరి మహేష్, కణితి ఉమా, కొత్తపల్లి రామకృష్ణ, జంపారుణ్, మంత్రి శేఖర్, దిమ్మల సాయి,డొక్కా ప్రేమ్ కుమార్, బీచ్ బాయ్స్ కమిటీ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి అహ్లాదకరంగా ఉంచండి

విశాలాంధ్ర-నక్కపల్లి : చెత్త నుండి సంపద తయారీ కేంద్రం షెడ్డు కు అన్ని వైపులా మొక్కలు నాటి ఆహ్లాదకరంగా ఉంచాలని మండల స్పెషల్ ఆఫీసర్ పి. ప్రసాద్ అన్నారు. శుక్రవారం నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామం నందు ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ విజిట్ చేసి, మొక్కలు నాటి షెడ్ ఆహ్లాధకరం గా ఉంచాలని క్లాప్ మిత్రాస్ ను ఆదేశించారు. తడి పొడి చెత్తను వేరుగా సేకరించి సంపద తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమం నందు సర్పంచ్ శ్రీ బొల్లం చంద్ర రావు, మండల పరిషత్ వైస్ ఎంపీపీ శ్రీ వెలగా ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సచివాలయం సిబ్బంది చేస్తున్న వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వే విజిట్ చేశారు. రాజయ్యపేట గ్రామం నందు గల జిల్లా పరిషత్ స్కూల్ పిల్లలకు అందచేస్తున్న మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయం సిబ్బంది ని ఈ రోజు వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వే 100% కంప్లీట్ చేయాలని తెలియజేశారు. ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ విజిట్ చేసి క్లాప్ మిత్రాలకు తడిచెత్త, పొడిచెత్త డోర్ టు డోర్ సేకరించి షెడ్ వద్ద అహ్లాధకారంగా మొక్కలు పెంచాలని మండల స్పెషల్ ఆఫీసర్ కార్యదర్శులు ను, సచివాలయం సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దెందుకూరి సీతారామరాజు, కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

ముగిసిన మహిళా సంఘాల శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రమైన వేపాడ వెలుగు కార్యాలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న మహిళా సంఘాల రుణాలు జీవనోపాధి ప్రణాళికలపై శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగుసాయి. మహిళా సంఘాల విఓఏలు యెన్యుములేటర్లకు శిక్షణ ఇస్తూ ఇప్పటివరకు మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు, అభివృద్ధి కార్యక్రమాలు రాబోయే కాలంలో వారు చేస్తున్న జీవనోపాధి కార్యక్రమాలపై వారికి ఏ విధమైన సహాయం అందించాలనేదే శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే మహిళా సంఘాల మహిళల ఆర్థిక అవసరాలుపై వారి జీవనోపాధి స్తితిగతులపై సర్వే చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సూర్యనారాయణ, సీసీ స్వామి తదితరులు పాల్గొన్నారు.